అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 03 జనవరి 2023 పేజీలు : 04



# ముఖ ఆధారిత హాజరు నమోదుకు చర్యలు తీసుకోండి

### - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు ముఖ ఆధారిత హాజరు నమోదు చేసేందుకు సాంకేతిక ఇబ్బందులు లేకుండా చూడాలని ఎన్ఐసి అధికారులను జిల్లా కలెక్టర్నాగలక్ష్మి ఆదేశించారు. నూతన సంవత్సరంలో ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేస్తూప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వ ఉద్యోగులంతా పాటించేలా చూడాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స హాల్లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధాప్య పింఛన్ను రూ.2750కి పెంచిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న కార్యక్రమాల కోసం క్షేత్రస్థాయిలో గ్రామ/వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయాలన్నారు.

గర్భిణీ స్త్రీలు తప్పని సరిగా అంగన్వాడీలలో భోజనం చేసేలా చూడాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామ/వార్డు సచివాలయ భవనాలు, ఆర్బికెలు, వెల్నెస్ సెంటర్లు, చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ భాస్కర్రెడ్డి, ఇన్చార్జ్ హౌసింగ్ పిడి కేశవనాయుడు, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ బాషా, డ్వామా పీడి వేణుగోపాల్రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా చూడాలి



దివ్యాంగుల కమ్యునిటీ భవన నిర్మాణం కొరకు కలెక్టర్కు విన్నవిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా సత్వర పరిష్కారం చూపాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి విచ్చేసి ప్రజల నుండి 88 అర్జీలను జిల్లా కలెక్టర్తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, గ్రీవెన్స్ అర్జీలు రీ ఓపెన్ క్యాటరిగిలో రాకుండా సరైనపరిష్కారం అందించాలన్నారు.

**ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తీ చేయండి**

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ తదితర త్వరితగతిన పూర్తీ చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్కుమార్ అధికారులను ఆదేశించారు. వివిధ రకాల అంశాలపై జిల్లాలోని ఆయాశాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వమించారు. గృహ నిర్మాణాల్లో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని, భవన నిర్మాణాలు సకాలంలో చేపట్టకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్పందన ఫిర్యాదుల గురించి తెలియజేస్తూ బుక్కపట్నం మండలం జానకంపల్లి సాంబశివారెడ్డికి చెందిన సర్వే నెంబర్ 1,572 లోని భూమి 1బిలో మార్పులు చేర్పుల అంశంపై రెవెన్యూ అధికారులు గత ఆరు సంవత్సరాలుగా అలసత్వం వహిస్తున్నారంటూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కొత్తచెరువు మండల కేంద్రంలో 384 సర్వే నెంబర్ నందు జగనన్న ఇళ్ళు రెండవ విడత ఇళ్ళపట్టాల పంపిణీలో స్థలం కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు, విచారణ చేపట్టాలని కోరుతూ పాపన్న, మహబూబ్ బాషాలువినతి సమర్పించినట్లు తెలియజేశారు.

**దివ్యాంగుల కమ్యునిటీ భవనం కొరకు స్థలం కేటాయింపుకు మొదటి ప్రాధాన్యత**

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వికలాంగ కమ్యునిటీ భవన నిర్మాణం కొరకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం ఫిర్యాదుల దినోత్సవంలో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు పి.ఎం.డి. షరీఫ్, కమిటీ ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి.రాజశేఖర్ రెడ్డి, రామాంజినేయులు, ధనుంజయ, వీరేష్బాబు, గంగాద్రి తదితరులు కమ్యునిటీ భవనం కేటాయించాలని కలెక్టర్కు వినతి సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కమ్యునిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇస్తామని, అలాగే భవన నిర్మాణం కొరకు నిధులు సేకరించుకోవాలని సూచించారు.

# ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దావూద్ ఇబ్రహీంలా తయారయ్యాడు



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

- డిజిపి పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్నారు
- గుడ్మార్నింగ్ పేరుతో భూదోపిడి చేస్తున్నారు
- మా కార్యకర్తలపై దాడి చేసిన వారికి విలువైన స్థలాలు.. డబ్బు నజరానాగా ఇచ్చాడు
- నాకు నా అనుచరులకు ఏమైనా జరిగితే మొదటి ముద్దాయి ఎమ్మెల్యేనే..!
- ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వెల్లడి

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో**

ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వ్యవహారం చూస్తే ధర్మవరం దావూద్ ఇబ్రహీంలా తయారయ్యాడని డిజిపి పేరుతో దౌర్జన్యాలకు పాల్పడు తున్నారని, గుడ్మార్నింగ్ పేరుతో భూదందా చేస్తున్నాడని, బిజెపి నేత ధర్మవరం మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆరోపించారు. సోమవారం అనంతపురంలోని తన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిజిపి రాజేంద్రనాథ్రెడ్డి తన బంధువు అని చెబుతూ ధర్మవరం ప్రాంతంలో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆయన విమర్శించారు. రిపోర్టర్లు వార్తలు రాస్తే.. బండ బూతులు తిడుతున్నాడని, పాత్రికేయులు చెప్పు కోలేని భాషలో తిడుతున్నారని ఆయన విమర్శించారు. ధర్మవరం ప్రాంతంలో ఎమ్మెల్యే , వారి అనుచరులు చేసిన అక్రమాలు, అవినీతిపై, దౌర్జన్యాలపై హై కోర్టులో ఎన్నోకేసులు వేశారని, అందులో 22 కేసులు ప్రజలకు అనుకూలంగా వచ్చాయన్నారు. మరో నాలుగు కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. నాలుగు ఎకరాల స్థలాన్ని చేజిక్కించుకునేందుకు సబ్రిజిస్ట్రర్ హరికృష్ణపై ఒత్తిడి తెచ్చారని ఆయన చేయలేదన్న ఉద్దేశ్యంతో ఏదో విధంగా అతనిపై యాక్షన్ తీసుకునే విధంగా చర్యలకు పాల్పడ్డారన్నారు. ధర్మవరం ప్రాంతంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆకృత్యాలు ఎక్కువయ్యాయని, చంపుతానని బెదిరిస్తున్నాడని ఇదేనా నీ సంస్కృతి, ఇదేనా నీ భాష, ఎక్కడ చదువుకున్నావ్ అంటూ ఆయన ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ధర్మవరం ఎమ్మెల్యే, వారి అనుచరులు దాడులకు పాల్పడితే నాకు గానీ, నా అనుచరులకు ఏమైనా జరిగితే మొదటి ముద్దాయి ఎమ్మెల్యేనే అవుతాడని ఆయన విమర్శించారు. నా అనుచరులు ఆరు మందిపై విచక్షణ రహితంగా దాడులు చేసిన 30 మందికి ధర్మవరం చెరువు లోతట్టుప్రాంతంలో ఒక్కొక్కరికి 2 సెంట్ల చొప్పున విలువైన భూమి ఇవ్వడంతోపాటు ఒక్కొక్కరికీ లక్ష నజరానా ఇచ్చాడని ఆయన విమర్శించారు. మా అనుచరులపై దాడులకు పాల్పడుతున్న వారిపై ధర్మవరం పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. ధర్మవరం ఎక్సైజ్ సిఐ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఎమ్మెల్యే అనుచరులను పట్టుకుని స్టేషన్లోకి వేస్తే స్టేషన్పై దాడి చేసి విడిపించుకు వెళ్లారన్నారు. ధర్మవరం వాళ్లంతా తింగరోళ్లని ఎమ్మెల్యే అంటుంటారని, అయితే ధర్మవరం ఎమ్మెల్యే మాత్రం వలస పక్ష అని ఆయన శింగనమల నియోజకవర్గం నుంచి వచ్చాడని ఆయన విమర్శించారు. గుడ్ మార్నింగ్ పేరుతో రోజు ఉదయాన్నే ధర్మవరంలో తిరుగుతూ ప్రైవేట్ భూములపై కన్నేసి నయానా భయాన పద్ధతులతో బెదిరించి ఆక్రమించుకుంటున్నారన్నారు. గుడ్మార్నింగ్ పేరుతో ప్రజా సమస్యలను గుర్తించి ఎక్కడైనారోడ్లు వేశావా, ఎక్కడైనా డ్రైనేజీలునిర్మించావా అంటూ ఆయన నిలదీశారు. ధర్మవరం నియోజకవర్గంలో 20, 30వేల ఇళ్లపట్టాలు ఇచ్చామని ఎమ్మెల్యే చెప్పుకుంటున్నారని, అయితే ఎక్కడ భూ సేకరణ చేశాడో.. ఎక్కడ భూములు కొన్నాడో.. చెప్పాలన్నారు. నేను ఇళ్లపట్టాలు ఇచ్చిన దాన్ని, నేను భూసేకరణ చేసిన దాన్ని కూడా తాను చేసినట్లు చెప్పుకుంటున్నాడని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే సోదరుడు కంకర మిషన్ పెట్టుకున్నాడని ఆ కంకరే ప్రజలందరూ కొనాలని ఎమ్మెల్యే హుకుం జారీ చేశాడన్నారు. అనంతపురం చుట్టు పక్కల టిప్పర్ కంకర 9వేలు ఉంటే, ధర్మవరంలో టిప్పర్ కంకర 15వేలు నడుస్తోందన్నారు. రెండింతల రేట్లతో ఆ కంకరే కొనాలని అందరిపైనా అజమాయిషీ చేయడం ఎంత వరకు సబబు అన్నారు. దీనికి కూడాపోలీసుల అండదండలు ఉన్నాయన్నారు. ఇసుక రీచ్లకు ప్రభుత్వం ఒకప్రాంతంలోఅనుమతులు ఇస్తే, మరొక ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలించి భారీ డబ్బులు ఆర్జించుకుంటున్నారన్నారు. జగనన్న లే ఔట్లలో సెంటు 3 లక్షలప్రకారం పెట్టాడని, ఎవరూ కొనుగోలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ధర్మవరంలో జగనన్న లే ఔట్లపక్కన ప్రవేట్ ప్లాట్లు వేసి బలవతంగా ప్లాట్లను ధర్మవరంలోని వారికి విక్రయిస్తున్నారని ఇది 75 కోట్ల స్కామని, ఆ ప్రైవేట్ స్థలాలకు 1బిలు కూడా లేవని అహుడ ఎలా అనుమతి ఇచ్చిందో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. జగనన్న లే ట్ల పక్కన ప్రైవేట్ స్థలాల్లో బలవంతంగా కొనుగోలు చేశారని, ఆ కొనుగోలు చేసిన వారందరూ నువ్వుమనస్పూర్తిగా ఆ స్థలాలు కొనుగోలు చేశామని కాణిపాకం వినాయక స్వామి వద్ద ప్రమాణం చేస్తేరాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వెల్లడించారు.

# అర్డర్లకు లక్ష...రెన్యూవల్కు పాతిక

- డీసీహెచ్ఎస్లో వర్క్ అర్డర్ల ముసుగులో డిప్యూటేషన్లు -I
- ఉమ్మడి జిల్లాలో తాను చెప్పిందే వేదం - కమీషనర్కు పంపిన నివేదిక ఉత్తిదేనా





**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్31, ప్రభాతవార్త**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీడీ అసుపత్రులు, ఏరియా అసుపత్రులు, సీహెచ్సీలు కలుపుకొని 22అసుపత్రులున్నాయి. రాష్ట్రంలో జిల్లాల విభజన అనంతరం నూతన కార్యాలయాలకు శాఖాధిపధులను నియమించారు. అందులో బాగమే శ్రీసత్యసాయి జిల్లాకు డీసీహెచ్ అధికారిగా సివిల్ సర్జన్ అయున తిప్పేంద్రనాయక్ను ఏఫ్రీయల్ 08వ తేదిన తూ..తూ మంత్రంగానే నియమించినప్పటికి, పూర్తి స్థాయిలో భాద్యతలు అప్పగించకపోవడంతో అనంత అధికారిదే పై చెయిగా అన్ని వ్యవహారాలన్ని తానే నడిపిస్తుంది. రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ అభివృద్ధి కోసం సీహెచ్సీ, ఏరియా అసుపత్రులు, సీడీ అసుపత్రులు, డీసీహెచ్యస్ నందు ఎనో న్న నియమకాలు చేపట్టినప్పటికి సిబ్బంది కొరత వుందంటూ...వర్క్అర ్డర్ల పేరుతో జిల్లా కలెక్టర్, కమీషనర్ కళ్ళకు గంతలు కడుతూ తప్పుడు నివేదికలు పంపుతూ... ప్రజాప్రతినిధుల పేర్లు వాడుతూ.. వర్క్అర ్డర్లను ఇష్టానుసారంగా అనంత కార్యాలయంలో ఇచ్చేస్తున్నారు. డీసీహెచ్ఎస్ నందు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కూడా వర్క్అర ్డర్ల పై సంవత్సరాలు తరబడి పాతుకుపోయారు. ప్రభుత్వం వైద్యం ప్రతి పేదవాడికి అందాలనే ఉద్ధేశ్యంతో నాలుగు అడుగు ముందుకు వేస్తుంటే, అక్కడ జిల్లా అధికారి మాత్రం అక్రమ సంపాదనకు పదిఅడుగులు ముందుకు వేస్తుందని చెప్పవచ్చు. అందులో భాగమే కంటి వెలుగు కార్యక్రమాన్ని అడ్డుపెట్టుకొని డాక్టర్లను తాత్కాలికంగా వర్క్అర ్డర్ల పై పంపుతున్నామనే చిన్నపాటి సాకుతో డాక్టర్లను మెదలుకొని జూనియర్, సీనియర్ సహాయకులను, ల్యాబ్ టెక్నీషియన్స్ను, ఎఎన్ఎం, ఎఫ్ఎన్ఓ సిబ్బందిని ఇలా..అఖరికి నాల్గోతరగతి ఉద్యోగులను కూడా వదలకుండా వర్క్అర ్డర్ల పేరుతో డిప్యూటేషన్స్ చేయడం ధన లాభమేనని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ అధికారి చేస్తున్న అవినీతికి కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ సహాయకులు, ఓ యూనియన్ నాయకుల సహాయసాకారాలు అందిస్తున్నారనే చెప్పవచ్చు. ఉరవకొండ సీహెచ్సీ అసుపత్రికి చెందిన ఒక జూనియర్ సహాయకురాలు పట్టమని ఐదు నెలలు కూడ గడవకనే వర్క్అర ్డర్ పై అనంతపురం కేంద్ర కార్యాలయం నందు వర్క్అర ్డర్ పై విధులు నిర్వహిస్తూ...ఉరవకొండ అసుపత్రి నందు హాజరు రిజిస్టర్ నందు డిప్యుటేషన్ టూ డీసీహెచ్ఎస్ అని వుండటం ఏమిటో ఉద్యోగం చేస్తున్న అధికారులకి, అర ్డర్ను ఇచ్చిన అధికారికే తెలుసు. ఇదే క్రమ ంలో ఇదే అసుపత్రి నందు విధులు నిర్వహిస్తున్న ఓ స్టాఫ్నర్సును 2020వ సంవత్సరం నుంచి ఒకే చోట దాదాపు రెండు సంవత్సరాలకు పైగా డిప్యుటేషన్ కింద శింగనమల సీహెచ్సీ నందు విధులు నిర్వహిస్తున్నప్పటికి ఈ అధికారి చూసి చూడనట్లు వ్యవహారించడం పై అవినీతికి అద్దం పడుతున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ కమీషనర్ ఏఫ్రియల్ 22న జిల్లాలో ఉన్న డిప్యుటేషన్లు, వర్క్అర్డర్లు రద్దు చేయాలని అధేశాలు జారి చేసినప్పటికి వాటిని లెక్క చేయకుండా వారి అధేశాలను తుంగలోకి తోక్కుతూ...ధనార్జనే ద్యేయంగా కొనసాగుతుంది. అధికారులకి మాత్రం అన్ని డిప్యుటేషన్లు రద్దు చేశామని, ఏలాంటి వర్క్అర్డర్లు ఇవ్వడంలేదని జిల్లా అధికారి కమీషనర్కు పంపిన నివేధికనే తెలుపుతున్నాయి. ఇలా చూసుకుంటూ..పోతే అనంత జిల్లా అధికారి కణేకల్లు మెదలుకొని అనంత కార్యాలయం వరకు చేసిన అవినీతి సేవలు అన్నీ ఇన్నీ కాదు. అందులో భాగమే డిసెంబర్ 26న సత్యసాయిజిల్లా పరిధిలోని హిందూపురం నుంచి రోళ్ళ సీహెచ్సీ అసుపత్రికి బదిలీ చేస్తూ...అర్డర్ను అనంత జిల్లా అధికారి చేయడం ఏమిటో విడ్డూరం. ధనం మూలం ఇథం జగత్ అన్న చ ందంగా 2022 ఏప్రియల్9 నుంచి లెక్కకు మించి వర్క్అర్డర్ల ముసుగులో డిప్యుటేషన్ల పర్వం కొనసాగుతుందని చెప్పవచ్చు.

> ఉద్యోగం చేస్తున్న ప్రాంతం మీకు నచ్చలేదా..అయితే వర్క్ అర్డర్కు లక్ష మూడు నెలల తర్వాతా అర్డర్ రెన్యూవల్కు పాతిక వేలు చెల్లించండి. మీకు నచ్చిన అసుపత్రిలో మీకు ఇష్టం వచ్చినన్ని రోజులు నేను ఉన్నంత వరకు నేను చూసుకుంటానని అభయం ఇస్తూ...తనదైన వ్యవహారాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వసుళ్ళు పర్వం సృష్టిస్తూ...జిల్లా కలెక్టర్కు, రాష్ట్ర కమీషనర్కు తప్పుడు నివేధికలు పంపుతూ..ముందుకు సాగుతుంది జిల్లా అసుపత్రుల సమన్వయ అధికారి.

# పబ్లిసిటీ కోసం ప్రజల ప్రాణాలు తీస్తున్న చంద్రబాబు

### - ఎమ్మెల్యే అనంత విమర్శలు

**అనంతపురం సిటీ, జనవరి 2 ప్రభాతవార్త**

పబ్లి సిటీ కోసం ప్రజల ప్రాణాలను చంద్రబాబునాయుడు తీస్తున్నాడని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చంద్రబాబు సభల విషయంలో పునరాలోచన చేయాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 46వ డివిజన్లో స్థానిక కార్పోరేటర్ రాజేష్తోకలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సోమవారం పాల్గొన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే నివాసం వద్ద సోమవారం నూతనంగా రాజీవ్ కాలనీ, 48వ డివిజన్ పరిధిలో మంజూరైన పింఛన్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా పింఛన్లనుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కొద్దిరోజుల వ్యవధిలోనే చంద్రబాబు పర్యటనల్లో 11 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. తన స్వార్థ రాజకీయం కోసం పబ్లి సిటీకోసం చంద్రబాబునాయుడు ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని విమర్శించారు. గతంలో గోదావరి పుష్కరాల్లో షూటింగ్ కోసం 29మంది ప్రాణాలు చంద్రబాబు వల్ల పోగొట్టుకోవాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ప్రజల్లో స్పందన, ఆదరణ లేకున్నప్పటికీ ఎక్కువ మంది వస్తున్నారని తన అనుకూల మీడియా ద్వారా ప్రచారంచేయించుకునేందుకు చేసిన ప్రయత్నం వల్లే ఇరుకు వీధిలో కందుకూరు సభ ఏర్పాటు చేసి 8 మంది అమాయకులు చనిపోయేందుకు చంద్రబాబు కారణమయ్యారన్నారు. అదే విధంగా ఆ సంఘటనలతో పశ్చాత్తాపం పొందకపోగా, గుంటూరులో చీరలు, సరుకులు ఆశ చూపి పెద్ద ఎత్తున అమాయకులను రప్పించి సరైన ఏర్పాట్లు చేయక పోవడం వల్ల ముగ్గురు చనిపోవడానికి కారణమయ్యారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కోర్టులు సుమోటాగా తీసుకుని కేసులు నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చంద్రబాబు సమావేశాలకు అనుమతించే విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని టీడీపీనేతల బ్లాక్ మెయిలింగ్కు లొంగ వద్దని సూచించారు. అదే విధంగా ప్రజలకు మేలు చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పనిచేస్తుంటే పింఛన్లు తొలగిస్తున్నారని, టిడిపి నేతలు గగ్గోలు పెట్టారని, ఈ నెలలో గతం కంటే ఎక్కువగా పింఛన్లు వచ్చాయని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో ప్రజలు పడొద్దని ఇదే సందర్భంలో ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వానికి అండగాఉండాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. ఆయాకార్యక్రమాల్లోనగర మేయర్ వసీం, డిప్యూటీమేయర్ వాసంతి సాహిత్య, రాజీవ్కాలనీ సర్పంచు ఆశాబితోపాటు పలువురు కార్పోరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

# వైకుంఠ ఏకాదశి రోజున పోటెత్తిన భక్తాదులు

- అంగరంగ వైభవంగా ఖాద్రీశుని ఆలయంలో వైకుంఠ ఏకాదశి - స్వామికి తొలి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**కదిరి టౌన్, జనవరి 2 ప్రభావార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం తెల్లవారు జామున 3 గంటల నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని నిత్యకంకర్యములు, బలిహరణ, కుంకుమార్చన, పుష్పార్చన, గంగాభిషేక జలాలతో స్వామివారిని విశేషంగా పూజించి అనంతరం పల్లకీలోకి ఆశీనులను గావించారు. కదిరి ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, వైస్చైర్మన్లు రాజశేఖర్రెడ్డి, క ఒమ ఉ్మ గంగాదేవి తదితరులు స్వామివారి పల్లకిని మోసి వైకుంఠ ద్వారం వద్ద ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తొలి పూజలు నిర్వహింపజేసి వచ్చే వైకుంఠ ఏకాదశి వరకు ప్రజలు సుఖశాంతలతో వర్ధిల్లాలని, పంటలు భాగాపండాలని, శ్రీవారి వద్ద మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తాలు తెల్లవారు జామున 3 గటల నుంచి వైకుంఠ ద్వార దర్శనానికి భారులు తీరారు. కర్ణాటక, తమిళనాడు, కడప, కర్నూలుతోపాటు చిత్తూరు ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తాదులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కదిరి డిఎస్పీ భవ్య కిషోర్ ఆధ్వర ్యంలో, పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు, రూరల్ సిఐ శంకర్నాయక్, అప్గ్రేడ్ సిఐ సూర్యనారాయణలు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకకుండా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణంనెలకొని ఉంది. ఈ సందర్భంగా ఆయలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, అంచనా చార్యులు, పార్థసారధి ఆచార్యులు, భక్తులకు ఆశీర్వచనాల ప్రవచనాలను వినిపించి వారికి ఆశీస్సులను అందించారు.



వైకుంఠ ఏకాదశి రోజున పూజ నిర్వహించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి



# పెన్షన్ కోసం ఎవరి దగ్గరకు వెళ్లి చేతులుకట్టు కోవాల్సిన అవసరం లేదు

### - జగనన్న పాలన అంటే పేదల ఇంటికే సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**శింగనమల, జనవరి 2 ప్రభాతవార్త**

మొదటి తేది రాగానే మన ఇంటి ముందుకు వచ్చి మన గుమ్మం తట్టి మీ కు పెన్షన్ అందజేసే విధంగా వ్యవస్థను రూపొందించిన దార్శనికుడు మన జగనన్న అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సో మవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు, కొత్త పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. జగనన్న ఉండగా మీరు పెన్షన్ కోసం ఎవరి వద్దకు వెళ్లి చేతులు కట్టు కోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. మీ దగ్గరకే వచ్చి పెన్షన్ ఇవ్వడం ప్రజాస్వామ్య చరిత్రలో ఎక్కడా లేదని ఏ ప్రభుత్వంలోనైనా ఇలా చేశారా అని ఆమెప్రశ్నించారు. అర్హత ఉంటే చాలు కులం లేదు, మతం లేదు, పార్టీ అన్న బేదాలు లేకుండా జగనన్న డబ్బులు ఇస్తున్నారని తెలి పారు. టిడిపి వారే మాకు ఫోన్ చేసి మాకు డబ్బులు అందుతు న్నాయని చెబుతున్నాయని ఇంకేం నిదర్శనం కావాలని అన్నారు. అందుకే మీ అందరూ ఓట్లు వేసే సమయంలో ఒకటికి నాలుగు సార్లు ఎవరి వల్ల మనకు ఉపయోగం ఉందో అని ఆలోచించి ఓటు వేయండన్నారు. జగన న్నపాలన అంటే పేదల ఇంటికే సంక్షేమ పథకాలు మరో 15 నెలల్లో ఎన్నికలు వస్తున్నా యి, వీళ్లందరూ వస్తారు, రకరకాల జిమ్మిక్కులు చేస్తారు, మాయ మాట లుచెబుతారు, అది చేస్తాం ఇది చేస్తాం అంటారు ఆ గారడీ వాళ్ల మాటలు విని మోసపోవద్దని ఆమె తెలిపారు. ఒక్క జగనన్నను మా త్రమే నమ్మి ఓటు వేయండని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, మండల ప్రత్యేక అధికారి ఉమాశం కరమ్మ, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకు మారి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, గ్రామ సర్పంచు నాగము నెమ్మ, వైస్ ఎంపిపి విజయ, ఎంపిటిసి-2 ఉమా, కోఆప్షన్ మెంబర్ ఆలీ బాషా, వైసీపీనాయకులు శ్రీకాంత్రెడ్డి, నాగవర్ధన్రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, భాస్కర్రెడ్డి, ఎల్. రాజు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

-ఉత్తరద్వార దర్శనానికి పెద్దసంఖ్యలో భక్తులు





ప్రత్యేక అలంకరణలో స్వామివారు

**హిందూపురం టౌన్, జనవరి 2 ప్రభాతవార్త**

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాల్లో స్వామివారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయంతో పాటు కొల్హాపురం మహాలక్ష్మి, విద్యానగర్‌లోని వేంకటేశ్వరస్వామి, గుడ్డం రంగ నాథస్వామి, మున్సిపల్ కార్యాలయంలోని శ్రీనివాసమందిరం, బాలాజీనగర్‌లోని వేంకటరమణస్వామి ఆలయాల్లో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉత్తరద్వార దర్శనానికి ఆలయాలకు పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. పేటా వేంకటరమణస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**అగళి, జనవరి 2 ప్రభాతవార్త**



రంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మండల కేంద్రమైన అగళిలో బ్రాహ్మణ వీధిలోగల రంగనాథస్వామి మూల విరాట్‌లను వివిధ రకాల పూలతో అలంకరించారు. ఉత్తర ద్వార దర్శనం చేస్తే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం, ఆ విధంగా రంగనాథస్వామికి ఏర్పాట్లు చేసి భక్తులకు సౌకర్యం కల్పించారు. మహా మంగళ హారతి, పంచామృతాభిషేకం, ప్రసాదాన్ని ఆలయ మండలి వారు పంపిణీ చేశ్మారు. అదే విధంగా కన్యకా పరమేశ్వరస్వామి ఆలంయలో వెంకటేశ్వర స్వామిని వివిధ ఆభరణాలతో, పూలతో వైకుంఠ దర్శన ద్వారం ఏర్పాటు చేసి భక్తులకు అవకాశం కల్పించారు. ఆలయ మండలి వారు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అదే విధంగా కురుబ సామాజిక వర్గం రంగనాథస్వామి దేవాలయంలో బాగా అలంకరించి వైకుంఠ ఏకాదశి సందర్భంగా పూజలు నిర్వహించారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ

**అగళి, జనవరి 2 ప్రభాతవార్త**



అయ్యప్ప పడిపూజ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళిలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గణపతి, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్య స్వామి మూల విరాట్‌లను వివిధ రూపాల్లో భక్తులు అలంకరించారు. మరీ ముఖ్యంగా అయ్యప్ప స్వామి మాల ధరించిన వారు అరటి గెలలతో 18 మెట్లను అలంకరించి అయ్యప్ప స్వామిపై పాటలు పాడుతూ భజన పూర్తి అయిన తర్వాత 18 మెట్లపై కర్పూర దీపాలను అలంకరించి మహా మంగళ హారతి, పంచామృతాభిషేకం, కర్పూర హారతులతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్త మండలి వారు పడి పూజకు హాజరైన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## అన్నదానానికి వేణు విరాళం

**హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త**



విరాళం అందచేస్తున్న కొండూరు వేణుగోపాల్‌రెడ్డి

పట్టణంలోని లక్ష్మీపురంలో వెలసిన శ్రీబాలాజీ ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జరిగే అన్నదాన కార్యక్రమానికి వైకాపా సీనియర్‌నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, ఆయన కుమారుడు హనీష్‌రెడ్డిలు 25 వేల రూపాయలను సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరాముడు, విజయకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

-ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

**చిలమత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త**



స్వామివారిని అలంకరించిన దృశ్యం

మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తెల్లవారు జాము నుండే చిలమత్తూరులోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి, శ్రీవేణుగోపాలస్వామి, సోమగట్ట, కోడూరు, కొడికొండలోని పలు ఆలయాలో ఉత్తరద్వారం నందు ఉత్సవ విగ్రహాలను భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సుప్రభాతసేవతో పాటు పంచామృతా భిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు కమిటీవారు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## స్వామిని దర్శించుకున్న బి.కె దంపతులు

**రొద్దం, జనవరి 2 ప్రభాతవార్త**



బికె దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

సోమవారం ముక్కోటి ఏకాదశి పండుగను సందర్భంగా రొద్దం మండల కేంద్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర దేవాల యంలో వేకువ జామునే కలియ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సమేత అమ్మోరు మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె. పార్థసారథి దంపతులు వెంకటేశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు బి.కె దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో పార్లమెంటు అధికార ప్రతినిది రొద్ద నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణ, మాజీ ఎంపిటిసి నాగేంద్ర, మాజీ డీలర్ ఉగ్రప్ప, కురుబ రామచంద్ర, బోయ వెంకటేసులు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఆలయ కమిటి సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 8న వాలీబాల్ టోర్నమెంట్

**పరిగి, జనవరి 2 ప్రభాతవార్త**

ఈ నెల 8వతేదీ ఆదివారం సేవామందిర్‌లో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్‌కు మండలంలోని యువత, విద్యార్థులు స్టడీసర్టిఫికెట్‌తో ఈ నెల 5వతేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8885158042, 9640979130కు సంప్రదించాలని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ



స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే, వైసీపీ శ్రేణులు

**రొద్దం, జనవరి 2 ప్రభాతవార్త**

రొద్దం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి వార్ల మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు వేకువజామునే ప్రత్యేక పూజలు, అభిషేకాలు వంటి తదితర పూజలు నిర్వహించారు. పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ తో పాటు ఎంపిపి చంద్రశేఖర్, బి. నారాయణరెడ్డి, మారుతిరెడ్డి, ఆర్య రవిశేఖర్‌రెడ్డి, వజీర్‌బాషా, సర్పంచ్ రూప, సోమిరెడ్డి లు ఆలయాన్ని సందర్శించి కళియుగ దైవం శ్రీ వెంకటేశ్వస్వామి వార్లును దర్శించుకుని పూజలు అభిషేకాలు చేయించుకుని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఆలయ కమిటి సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బి.కె పార్థసారథి చేతుల మీదుగా

## వార్త క్యాలండర్ ఆవిష్కరణ



వార్త క్యాలండర్ ఆవిష్కరిస్తున్న బి.కె

**రొద్దం, జనవరి 2 ప్రభాతవార్త**

2023 నూతన వార్తా క్యాలండర్‌ను శ్రీ సత్యసాయి జిలా టిడిపి అధ్యక్షులు పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించి నిజాలు నిర్భయంగా రాసే వార్తా పత్రిక యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, పార్లమెంటు తెలుగుయువత ఉపాధ్యక్షులు ఈసీ హరీష్, మండల ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణ, మాజీ ఎంపిటిసి నాగేంద్ర, దేవా నరసింహప్ప, మాజీ డీలర్ వెంకటేసులు, రుద్రప్రసాద్, రాజప్ప, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇదేమి కర్మ కార్యక్రమం

**అమరాపురం, జనవరి 2 ప్రభాతవార్త**



ఇదేమీ కర్మ కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలో చిన్నకుదు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేమీ కర్మ మనరాష్ట్రానికి అనేక కార్యక్రమాన్ని హలుకూరు టిడిపి పంచాయతీ కన్వీనర్ చెన్నబసప్ప ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ గణేష్, జిల్లా టిడిపి కార్యదర్శి నరసింహామూర్తి, మండల కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి,టిడిపి నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ఇదేమీ కర్మ కార్యక్రమం ద్వారా ప్రజలకు మిస్ కాల్ ద్వారా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం నందు స్థానిక నాయకులు శ్రీనివాస్, నాగరాజు, మాజీ వైస్ సర్పంచ్ ఈశ్వరప్ప, మాజీ డీలర్ రామన్న, నాగరాజు, వీరభద్రప్ప, ఈరన్న, రామన్న, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**అమరాపురం, జనవరి 2 ప్రభాతవార్త**



స్వామి వారి అలంకర దృశ్యం

మండల కేంద్రంలోనున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయం నందు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయాల్లో వెలసిన స్వామి వార్ల మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరాపురం పట్టణ ప్రజలు, ఆర్యవైశ్య సంఘం నాయకులచేత ఏకాదశి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్ల మూలవిరాట్ లకు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ కాంతులు వెదజల్లే విద్యుత్ అలంకరణ చేశారు. కలియ దైవం వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని దేవాలయ ప్రాంగణంలో ఊరేగింపు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సదాశివ నివేదికను వ్యతిరేకిస్తూ

## బెంగుళూరులో బృహత్ ప్రకటన



కొలంలో సమావేవంలో మాట్లాడుతున్న హెచ్‌వి రమేష్

**పావగడ, జనవరి 2 ప్రభాతవార్త**

న్యాయమూర్తి ఏజే సదాశివ అయోగ నివేదిక అమలును వ్యతిరేకిస్తూ జనవరి 10 బెంగుళూరులో చేపట్టిన బృహత్ ప్రతిఘటన సమావేశానికి పావగడ తాలూక నుంచి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని బోయ సమాజ నాయకుడు హెచ్‌వి.రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని గురు భవన్‌లో ఏర్పాటు చేసిన కర్ణాటక రిజర్వేషన్ సంరక్షణ సమితి, కొలంబో సంఘటనల ఒక్కూటల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జస్టిస్ ఏజే సదాశివ అయోగాన్ని రాజకీయం చేస్తున్నారని ఎన్నికల సమయంలో మాత్రమే దాని అమలుపై మాట్లాడుతూ.. ఎస్సీ జాతులలో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. బోవి సంఘం జిల్లా అధ్యక్షుడు ఓంకార్ మాట్లాడుతూ.. 2012లోనే ప్రభుత్వానికి నివేదికను అందించాల్సి ఉండగా ఇంత వరకు ఎందుకు బహిరంగం చేయలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా భోజరాజు, సుజిత్, రమేస్ రాథోడ్, గోవింద్‌నాయక్, శ్రీరామనాయక్, శకుంతలా బాయి, తిమ్మరాజు, దేవరాజు, శివమూర్తి, హనుమంతరాయప్ప, బంగారప్ప, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి, సర్పంచ్

**రొద్దం,జనవరి 2 ప్రభాతవార్త**

వార్త పత్రికా యాజమాన్యం నూతనంగా 2023 క్యాలండర్‌ను సోమవారం రొద్దం మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిపి చంద్రశేఖర్, రొద్దం సర్పంచ్ రూప లు ఆవిష్కరించి వార్తా పత్రిక యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూచెర్ల సర్పంచ్ సోమిరెడ్డి, వజీర్ బాషా, స్కూల్ కమిటి చైర్మన్ బోయనారాయణ, వీవోఆర్డీ కేశవరెడి తదితరులు పాల్గొన్నారు.



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి, సర్పంచ్

## ఉత్తర ద్వారంలో తరించిన భక్తజనం

**బత్తలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త**



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని వివిధ దేవాలయాల లో తెల్లవారుజామునుండే భక్తులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామి వార్ల ప్రత్యేక పూజలలో పాల్గొని తరించారు. సోమవారం మండల కేంద్రం లోని లలితా త్రిపుర సుందరి ఓంకారేశ్వరస్వామి ఆలయం, శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయం, దంపెట్ట చెన్నకేశ స్వామి ఆలయం, ముష్టూరు శివాలయాలలో భక్తులకు ఉత్తర ద్వార ప్రవేశం కల్పించారు. తెల్లవారుజామునే దేవాలయాలలో స్వాములకు అభిషేకాలు, అలంకార సేవలు, వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దంపెట్లలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పిటిసి కోటి సుధ, ఎంపిపి గుర్రం వనజ, వైకాపా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి వెంగళరెడ్డి తదితరులు తమ కుటుంభ సభ్యులతో కలసి పూజలలో పాల్గొన్నారు.

## సంజీవపురంలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త**



పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

మండలంలోని సంజీవపురం గ్రామంలో అధికారులు వరిపంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. సోమవారం గ్రామంలోని సర్వే నెంబరు 3 చంద్రకళ వ్యవసాయ పొలంలో నిర్వహించిన పంటకోత ప్రయోగాలలో 6.300కేజీల దిగుబడి వచ్చినట్లు ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మినరసింహర్మ తెలిపారు. ఈ పంటకోత ప్రయోగాలలో ఏఓ ఓబిరెడ్డి, విఏఏ నిఖితకుమారి, మహిళా కానిస్టేబుల్ శోభా, ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ అధికారి రఫి, రైతులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అధికారులు సమన్వయంతో పని చేయండి -ఇన్‌చార్జ్ డిఇఓ యు.మీనాక్షి

**కొత్తచెరువు, జనవరి 02, ప్రభాతవార్త**



కేక్‌కట్ చేస్తున్న ఇన్‌చార్జ్ డిఇఓ యు.మీనాక్షి

శ్రీ సత్యసాయి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో పని చేస్తున్న వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షమ్మ అధికారులకు సూచించారు. సమగ్ర శిక్ష కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో సమావేశం నిర్వహించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభ కాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష సూపరింటెండెంట్ ప్రాంక్లిన్, సిఎంఓ ఓబులపతి, ఎఫ్ఎఓ సరస్వతి, జెఏఓ సుబ్బారెడ్డి, అసిస్టెంట్ ఎఎంఓ మహేందర్ రెడ్డి, జి.సి.డి.ఓ శివమాధవి, సీనియర్ అసిస్టెంట్లు సకీనాబీ, హాజీవలి, లక్ష్మిదేవి, సిసి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ**

సమగ్రశిక్ష కార్యాలయం నందు జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్‌ను సోమవారం ఇన్‌చార్జ్ డిఇఓ యు.మీనాక్షి చేతుల మీదుగా ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూఢనమ్మకాలతో చీకట్లో ఉన్నవారిని వెలుగు వైపు నడిపిస్తూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి మహేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, సమగ్రశిక్ష అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వాటర్ మెన్ మహమ్మద్ తాజ్ మృతి

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జనవరి 02, ప్రభాతవార్త**



ఆర్థిక సహాయం అందిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు, అధికారులు

పుట్టపర్తి పంచాయతీ పరిధిలో అలాగే మున్సిపాలిటీ పరిధిలో వాటర్‌మెన్‌గా, కార్మికుడిగా గత 30 సంవత్సరాలుగా సేవలు అందించిన మహమ్మద్ తాజ్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డిల ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ ఆసిఫ్, వైస్ ఛైర్‌పర్సన్ మరుట్ల శ్రీలక్ష్మి, వైస్ ఛైర్మన్ మాతంగి తిప్పన్న, వైసిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ నారాయణ రెడ్డిలు వారి ఇంటి వద్దకువెళ్ళి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరపున తక్షణ ఆర్థిక సహాయం క్రింద రూ.15 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహమ్మద్ తాజ్ సేవలు మరువలేనివని, ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.

## స్పందన అర్జీల పరిష్కారానికి చొరవ చూపండి

**బత్తలపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త**

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు త్వరతగతిన పరిష్కారం చూపాలని డిప్యూటి తహశీల్దార్ హరిప్రసాదు అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, పంచాయితీలలోని సచివాలయాలలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పందనలో ఆరు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. వాటిలో ఆన్‌లైనులో భూమి ఎక్కువ చూపుతోందని 3 అర్జీలు, సబ్‌డివిజన్ కోసం 2అర్జీలు, తమ బోరు సమీపంలోనే బోరువేస్తున్నారని ఒక అర్జీ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ కార్యాలయ సూపరింటెంట్ శ్రీదేవి, ఏపిఓ ఆదెప్ప, మండల ఇంజనీర్ రమణయ్య, ఏఓ ఓబిరెడ్డి, ఏపిఓ ఆదెప్ప, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, పశువైద్యాధికారి గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష భగ్నం చేయడం తగదు

**కొత్తచెరువు, జనవరి 02, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య యుతంగా కాపుల రిజర్వేషన్ కొరకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఇంట్లోనే దీక్ష చేస్తున్న హరిరామజోగయ్యపై పోలీసు బలంతో ఆయన దీక్షను భగ్నం చేయడం ఎంతమాత్రం తగదని కొత్తచెరువు మండల జనసేన నాయకులు పూలశివప్రసాద్, వెంకటరాముడు, టైలర్ రఘు, గూడా మధు, పూలరెడ్డప్ప, శ్యాంసుందర్ తదితరులు పేర్కొన్నారు. హరిరామజోగయ్యను ఆసుపత్రికి తరలించి మరీ దీక్ష భగ్నం చేయడం ప్రభుత్వం నిరంకుశపాలనకు పరాకాష్టగా అభివర్ణించారు.

## రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోండి

**పుట్టర్తిరూరల్, జనవరి 02, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటి స్థలాల పంపిణీ విషయంలో కొత్తచెరువు రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతూ, అనర్హులకు విలువైన స్థలాలను కట్టబెడుతున్నారంటూ పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు శ్రీసత్యసాయి జిల్లా హెచ్ఆర్‌సిపిఐ వర్కింగ్ ఛైర్మన్ ఎం.వి.పాపన్న, జిల్లా మైనారిటీ ఛైర్మన్ మహబూబ్ బాషా, కొత్తచెరువు మండల వర్కింగ్ ఛైర్మన్ సాయి, చంద్రాయుడు, శ్రీనివాసులు తదితరులు కోరారు. మండల కేంద్రమైన కొత్తచెరువు నందు ఇటీవల రెండవ విడతలో భాగంగా పంపిణీ చేసిన 145 ఇళ్ళ పట్టాలలో అక్రమాలు జరిగాయని, ఈ అక్రమాలకు పాల్పడ్డ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనర్హులను గుర్తించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సామాజిక తనిఖీలు నిర్వహించి అవినీతి పరుల ఆట కట్టించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు.

## శ్రీలక్ష్మినారాయణ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

**బుక్కపట్నంరూరల్, జనవరి 02, ప్రభాతవార్త**



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ దంపతులు

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గురుస్వామి కలెక్టర్‌ను దుశ్శాలువతో సత్కరించి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేయించారు.

## పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించండి

-అడిషనల్ ఎస్పి కె.వి.రామకృష్ణప్రసాద్



బాధితుల సమస్యలను వింటున్న అదనపు ఎస్పి, ఎస్‌బి డిఎస్‌పి

**పుట్టపర్తి, జనవరి 02, ప్రభాతవార్త**

స్పందన అర్జీల ద్వారా ప్రజల నుండి వచ్చే అర్జీలకు పోలీస్ పరిధిలో ఉన్న సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్.పి. కె.వి.రామకృష్ణప్రసాద్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల బాధలు, సమస్యలను అదనపు ఎస్పి సావధానంగా విని 35 అర్జీలను స్వీకరించారు. ముఖ్యంగా రస్తావివాదాలు, కుటుంబ కలహాలు, అదనపు కట్నం కొరకు భర్త/ అత్తారింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, భూవివాదాలు, ఆర్థిక, సైబర్ మోసాలు తదితర సమస్యలను ఎస్పి సావధానంగా విని పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు అర్జీలను ఫార్వర్డ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మారుమ్రోగిన గోవిదం నామస్మరణ..

- ఘనంగా వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు




స్వామివారిని దర్శించుకుంటున్న భక్తాదులు

**ధర్మవరం, జనవరి 2 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీనివాస నగర్‌లో గత శ్రీ లక్ష్మివేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు గోవిందనామ స్మరణతో, మారుమ్రోగింది. దేవాలయ అభివృద్ధి కమిటీ, దాతలు, భక్తాదుల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అర్చకులు రాజేష్, ఆచార్యులు, మోహన స్వామి భక్తాదుల, దాతల కమిటీ పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించారు. సోమవారం రోజున మూల విరాట్‌కు పంచామృతాభిషేకం, విశేష అలంకరణ అర్చన గావించారు. సాయంకాలం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు స్థానికంగా కాకుండా ఇతర జిల్లాల నుంచి వచ్చి స్వామివారిని వేలాదిమంది దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నంశెట్టి శ్రీనివాసులు, చెన్నంశెట్టి రమేష్‌కుమార్‌తోపాటు వందలాది మంది భక్తాదులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి

**తాడిమర్రి, జనవరి 2 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో చెన్నకేశవుల మూల విరాట్



వాసవి ఆలయంలో ఉత్తర ద్వారం దృశ్యం

ముక్కోటి ఏకా దశి పర్వదినాన్ని సోమవారం తాడిమర్రి మండలంలో భక్తులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు జైరామయ్య స్వామి, సంతోష్ స్వామిలు స్వామివారికి 5 రూపాయల నాణ్యాలతో ప్రత్యేకంగా అలంకరించి పలు రకాల పుష్పాలతో స్వామి వారిని అందంగా అలంకరించారు. అలాగే ఉత్తర ద్వారాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ఆలయ దర్శనాన్ని కల్పించారు. వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారికి టెంకాయలు, ఫల పుష్పాలు సమర్పించారు. అలాగే లక్ష్మి నరసింహస్వామి దేవాలయం, మండలంలోని ఏకపాదం పల్లి, నరసింహస్వామి దేవాలయంను, పత్రపల్లి ఆంజినేయస్వామి దేవాలయం, నెడిగల్లు గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయంలోనూ ఉత్తర ద్వార దర్శనాన్ని కల్పించారు.

**శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు :** తాడిమర్రిలోని ఉన్నత పాఠశాల వద్దగల పురాతన కాలం నాటి శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. ఈ సందర్భంగా విక్రమార్కయ్య స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భక్తాదులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఆత్మకూరు కోన మల్లేశ్వరస్వామి క్షేత్రంలోనూ వైకుంఠ ఏకాదశి పూజలు జరిగాయి.

అన్న క్యాంటీన్లు మూసేసి

## పేదల కడుపు కొట్టిన వైసీపీ ప్రభుత్వం

**ధర్మవరం క్రైం, జనవరి 2 ప్రభాతవార్త**



అన్నదానం చేస్తున్న తెలుగుదేశం నాయకులు

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న కాంటీన్లు మూసేసి వైసీపీ ప్రభుత్వం పేదలకడుపు కొట్టిందని తేదేపా నాయకులు విమర్శించారు. ధర్మవరం నియోజకవర్గ బాధ్యులు పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర యంలో నిర్వహించే అన్న క్యాంటీన్‌ను సోమవారం రోజున ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల అన్న క్యాంటీన్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గత 24 రోజులుగా ప్రతి సోమవారం పేద ప్రజల కడుపు నింపడానికి పట్టణంలో అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత భోజన సదుపాయాన్ని నిర్వహించడం ఆనందదాయకమన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని వచ్చేది తెలుగు దేశం ప్రభుత్వమేనని ప్రతి మండలానికి ఒక అన్న క్యాంటీన్‌ని ఏర్పాటు చేసి పేదల కడుపు నింపుతామని ఈ సందర్భంగా తేదేపా నాయకులు అన్నారు. నేటి అన్న క్యాంటీన్‌కు తన సహాయ సహకారాలు అందించిన, ఊరు వాకిలి సురేష్ కమ్మువారిపల్లి (గ్రామం)కి తెలుగు దేశం పార్టీ తరుపున అభినందనలు తెలియజేశారు.

## నకిలీ పోలీసుల మకిలి వదిలేదెన్నడు..?

తాడిపత్రి, ప్రభాతవార్తః తాము స్క్వాడ్ అంటూ కొందరు, తాము పోలీసులమంటూ ఇంకొందరు వచ్చి తమ చేతుల్లో నగదును నడిరోడ్డు మీద దోచుకె ళుతున్న సంఘటనలు ఇటీవల వెలుగు చూస్తున్నాయి. ఈ నకిలీ పోలీసుల మకిలీ వదిలించకపోతే సామాన్యులు రోడ్డుమీదకు ఒంటరిగా రావాలంటే భయపడే పరిస్థితి కనిపిస్తోంది. ఒంటిరిగా కాలినడకన, ద్విచక్రవాహనాల్లో వెళుతున్న వారే లక్ష్యంగా చేసుకొని కొందరు దుండగులు దోపిడీలకు పాల్పడుతున్నారు.

**•మొన్న పక్కీరప్ప..** యాడికి మండలం తూట్రాళ్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పక్కీరప్ప అనే కూలీ రాయలచెరువు నుంచి పచ్చారుమేకలపల్లికి రోడ్డుమీద నడిచి వెళుతుండగా పది రోజుల కిందట దోపిడీకి గురయ్యాడు. అతను నడిచి వెళుతున్నప్పుడు వెనుక నుంచి ఇద్దరు వ్యక్తులు శిరస్త్రాణం ధరించి ద్విచక్రవాహనంపై వచ్చి మా వెనుక స్క్వాడ్ వస్తోంది, త్వరగా నీ వద్ద ఉన్న డబ్బు బయటికి తీసివ్వు అని ఆందోళనకు గురి చేశారు. అసలైన పోలీసులేమోనని భయపడిన పక్కీరప్ప తన వద్ద ఉన్న రూ.23 వేలు వారికివ్వగానే రయ్యిమని ద్విచక్రవాహనంపై దూసుకెళ్లారు. తేరుకున్న పక్కీ రప్ప స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోయిన సొమ్ము తిరిగి రాలేదు.

**•నిన్న ఓబిరెడ్డి..!** యాడికి మండలం వేములపాడుకు చెందిన ఓబిరెడ్డి అనే గుత్తేదారు తన స్వగ్రామం నుంచి సజ్జలదిన్నె వద్ద తాను చేపట్టిన పనులను పరిశీలించడానికి ఈ నెల 28న ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. తాడిపత్రి మండలం ఇగుడూరు వద్దకు చేరుకోగానే ఇద్దరు వ్యక్తులు ఓబిరెడ్డిని అటకాయించి తాము పోలీసులమని, వాహనం తనిఖీ చేయాలంటూ పేర్కొన్నారు. ఇటీవల మీలాంటి వృద్ధుల వాహనాల్లోనే గంజాయి, గుట్కా వంటివి రవాణా అవుతున్నాయని చెప్పి వాహనాన్ని తనిఖీ చేశారు. అను మానస్పదంగా ఏమీ కనిపించకపోవడంతో జేబులో ఏమున్నాయో బయటికి తీయమని బెదిరించారు. కూలీలకు చెల్లించడానికి ఉంచుకున్న రూ. 20 వేలు కనిపించే సరికి వాటిని లాక్కొని,ఓబిరెడ్డి వాహనానికి ఉన్న తాళాన్ని దూరంగా విసిరేసి వారు వచ్చిన వాహనంలోనే పారిపోయారు. బాధితుడు లబోదిబోమంటూ పోలీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయి ంది. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా, సామాన్యులు దోపిడీకి గురికాకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని, నిఘా పెంచి దారిదోపి డీలకు పాల్పడు తున్న దుండగుల ఆచూకీ కనిపెట్టాలని బాధితులు కోరుతున్నారు.


బాధితుడు ఓబిరెడ్డి

## పెన్నహోబిళ క్షేత్రంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి

### - ఉత్తరద్వార దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు - శ్రీవారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకరణ, పూజలు, అర్చనలు - భక్తులకు ప్రసాదం కూడా పంపిణీ చేయకపోవడంపై విమర్శలు

ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. ఉత్తర ద్వారం వద్ద శ్రీదేవి భూదేవి సమేత సమేత శ్రీ లక్ష్మినరసింహస్వామి ఉత్స వమూర్తులను వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు దర్శించుకు న్న అనంతరం గర్భగుడిలో ప్రత్యేకమైన పూలతో విశేషాలంకరణలో దర్శనవి ఎచ్చిన శ్రీ లక్ష్మినర సింహస్వామి వారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగగా ఉదయం 6 గంటల నుండే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులకు అనుమ తివ్వగా సాయంత్రం వరకు కూడా రద్దీ కనిపించింది. ఏడాదికి దాదాపు కోటి రూపాయల ఆదా యం కల్గిన ఆలయంలో భక్తులకు కనీసం ప్రసాదం కూడా పంపిణీ చేయక పోవడం విశేషంగా చెప్పాలి. ప్రతి ఏడాది తరహాలోనే దాత అయిన ఒక భక్తుని సహకారంతో దిగువన అన్నదాన సత్రంలో అన్నదానం కొనసాగింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పెన్నహో బిళం అవుట్‌పోస్టు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ఏ.ఎన్. ద్వారకనాథాచార్యులు, గుండుస్వామి, సత్యనారాయణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మినరసింహస్వామి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు


దర్శనానికి బారులుతీరిన భక్తులు

## ఇక స్పందన అర్జీలు నేరుగా ముఖ్యమంత్రికే

### - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో

స్పందన కార్యక్రమం ద్వార సమర్పించే అర్జీలను, అర్జీలపై ఇక నుంచి నేరుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పర్యవేక్షించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా అధికారులు సక్రమంగా సమాధానాలు ఇవ్వని అర్జీలను ముఖ్యమంత్రి కార్యాలయం పరిశీలనలో ఉంటాయన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా క లెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్‌లు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నేరుగా పర్యవేక్షించనున్నారన్నారు. సోమవారం స్పందన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 410 అర్జీలను ప్రజలు సమర్పిం చారన్నారు. ప్రతి అర్జికి ఉద్యోగులు నాణ్యమైన పరిష్కారాలు అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ గాయత్రిదేవి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఆర్డిఓ మధుసూధన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

## శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో

.వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం ఉదయం దర్శించుకు న్నారు. వేంకటేశ్వరస్వామిని ప్రత్యే దర్శనంచేసుకున్న అనంతరం తిరుచానూరు వెళ్లి పద్మావతి అమ్మ వారిని దర్శించుకున్నారు. అక్కడ నుంచి శ్రీకాళహస్తికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులు ఈశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.


స్వామివారిని దర్శించుకుని వస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

## గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుమల దేవర ఆలయం

### - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు

రామగిరి, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని తిరుమల దేవర ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా గోవిందనామ స్మరణంతో ఆలయం మార్మోగింది. సోమవారం ఉదయమే మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి వేరువేరుగా ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాదంతా మంచి జరిగి శుభాలుకలగాలని దేవున్ని ప్రార్థించినట్లు వారు పేర్కొన్నారు. పలు గ్రామల నుంచి వచ్చిన భక్తులతో ఆలయమంతా కిటకిటలాడింది. భక్తులను పరిటాల సునీత ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కాసేపు ముక్కోటి ఏకాదశి గురించి చర్చించారు.


తిరుమల దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## ఆలూరుకోనలో వైకుంఠ ఏకాదశి వేడుకలు


శ్రీరంగనాథస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం


ఆలయం ముందు ధ్వజ స్తంభాన్ని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, జనవరి 2 ప్రభాతవార్త

మండలంలోని శ్రీఆలూరుకోన రంగనాథస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలు, పూలు, అరటిపిలకలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, అభిషేకం, తిరుప్పావైసేవాకాలంతో పాటు సహస్ర తులసిదళార్చన, నివేదన, శాత్తుమొర్రై, మహామంగళహారతి తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీఆంజనేయ స్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. మండలంతో పాటు తాడిప త్రి పట్టణం, ఇతర ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీచైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఇఒ నరసయ్య, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీంలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం

### - ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, సిఈసి సభ్యులు సోమశేఖర్‌రెడ్డి


నరసింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే


నివాళులర్పిస్తున్న సోమశేఖర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, జనవరి 2, ప్రభాతవార్త : అధైర్య పడకండి పార్టీ, మేము అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర సిఈసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డిలు గుండెపోటుతో మృతి చెందిన వైకాపా నాయకుడు ఎద్దుల నరసింహారెడ్డి కుటుంబానికి భరోసా ఇచ్చారు. మండలంలోని డబురువారిపల్లికి చెందిన వైకాపా నాయకుడు నరసింహారెడ్డి ఆదివారం రాత్రి గుండోపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, సిఈసి సభ్యులు సోమవారం నరసి ంహారెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైకాపా నాయకుడు నరసింహారెడ్డి మృతి మండలంలో పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ఆదేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని అకాంక్షించారు. వీరి వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎమ్మెల్యే కేతిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

తాడిపత్రిఅర్బన్, జనవరి 2 ప్రభాతవార్త

పట్టణంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసానికి మున్సిపల్ కమీష నర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ మునివేలు, ఎంఇఒ నాగరాజులు చేరుకుని ఎమ్మెల్యేను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆయనకు పుష్పగుచ్చం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందచేస్తున్న తహశీల్దార్, ఎంఇఒ

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇదేం ఖర్మ చంద్రబాబు

### సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

తాడిపత్రిఅర్బన్, జనవరి 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇదేం ఖర్మ చంద్రబాబు అంటూ వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గుంటూరు దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన దశమగ్ర హమన్నా రు. చంద్రబాబు ఎక్కడ కాలు పెడితే అక్కడ బూడిద అవుతో ం దన్నారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా వుండాలంటే నీ ప్రచార పిచ్చి మానుకోవాలన్నారు. చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయం ప్రజల ప్రాణాలు తీయడానికా ఎంత మందిని అధికార దాహానికి బలిపశువులను చేస్తావ న్నారు. చంద్రబాబువి వెన్నుపోటు రాజకీయాలన్నారు. ఎప్పుడు సిఎం కుర్చీ పైనే ధ్యాసన్నారు. జగన్‌మోహ న్‌రెడ్డిని ఎప్పుడు దించుదాము వెంటనే ఎప్పుడు సిఎం అవుదామనే ఆలోచ నలే తప్పా ప్రజలకు సేవ చేయాలని, తన ప్రభుత్వంలో ప్రజలకు చెప్పుకో దగ్గ కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యం చంద్రబాబుకు వుండదన్నారు. మార వయ్య బాబు ఇదేం ఖర్మ మా రాష్ట్రానికి ఎంతో మంది ముఖ్యమం త్రులను చూశాం కానీ ముఖ్యమంత్రి అవా ్వలని ప్రచారం పిచ్చితో ఎంత మంది ప్రజల ప్రాణాలు తీసుకుంటావన్నారు. తక్షణమే చంద్రబాబుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. చంద్రబా బు పరిపాలన కరువుకాటకాలు తప్ప ప్రజలు సంతోషంగా వున్న రోజే లేదన్నారు. చంద్రబాబుకు పంచభూతాలు కూడా సహకరించడంలేదన్నారు. కొత్త సంవత్సరం రోజే ఇలా జరిగిందంటే ఈ సంవత్సరం అంతా నీవు ఎక్కడ పాదం మోపితే అక్కడ పంచభూతాలు కూడా సహకరిం చబోవ న్నారు. ముఖ్యంగా ప్రచారపిచ్చి మానుకోవాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ప్రజలే నీకు ఓటుతో సమాధానం చెబుతారని ఆయన పేర్కొన్నారు.


మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

## శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

### - వైభవోపేతంగా కళ్యాణోత్సవం - ముగిసిన బ్రహ్మోత్సవాలు

కొత్తచెరువు, డిసెంబర్ 02, ప్రభాతవార్త

మండల పరిదిలోని ఇళ్ళవెంకటంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామిని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సతీసమేతంగా దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారా శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామిని దర్శించుకొని పురోహితులతో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రారంభించి శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి కల్యాణోత్సవంను వైభవోపేతం గా నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకునేందుకు ఉమ్మడి శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల నుండే కాక ఇతర ప్రాంతాల నుండి సైతం భక్తులు భారీగా తరలిరావడంతో గ్రామం లో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలైన ఉషారాణి, చన్నారెడ్డిల చేతుల మీదుగా ఈ కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణతో ఇళ్ళవెంకటంపల్లి గ్రామంలో మారు మ్రోగిింది. కల్యాణో త్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసా దాలు అందించడ ంతో పాటు పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం నిర్వహించా రు. భక్తుల రద్దీకి అనుగుణ ంగా సిఐ జయ నాయక్, ఎస్ఐలు కె.ఎం.లింగన్న, ప్రదీప్, రఫీలతో పాటు 70 మంది పోలీస్ సిబ్బంది ఈ బందో బస్తు కార్యక్రమం పాల్గొన్నారు.


శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామిని దర్శించుకుంటున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

## మా భూమికి పరిహారం చెల్లించండి..సార్

### - జాయింట్ కలెక్టర్ ముందు ఆవేధన వ్యక్త పరచిన రైతులు

అనంతపురం కల్టెరేట్, జనవరి2, ప్రభాతవార్త.

వ్యవసాయం చేసుకుంటున్న భూమిని తీసుకొని, ఇంత వరకు మా భూములకు నష్టపరిహారం అందలేదని, మూడు నెలలుగా కార్యాలయం చుట్టు తిరుగుతున్నామే తప్ప ఇంత వరకు రెవెన్యూ అధికారులు నష్టపరిహారానికి కార్యచరణ మెదలు పెట్టలేదని, మా పక్కన వున్న రైతులకు మూడు నెలల కిందటే వారి ఖాతాకు నగదు జమ చేశారని, కార్యాలయాల వద్ద రోజులు తరబడి పడిగాపులు పడుతున్నామని రైతులు జాయింట్ కలెక్టర్ ముందు అవేధన వ్యక్త పరిచారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా కందుకూరు రైతులు వినతిని అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనంతపురం, హిందూపుర ం పట్టాణాభివృద్ధి సంస్థ మధ్య ఆదాయపు పథకం కింద అనంతపురం మండల పరిధిలోని కందుకూరు గ్రామ పోలం నందు సర్వే నెంబర్ 235,498, 499,500,501,502,503,504 నందు దాదాపు 78.06ఎకరాల ప్రభుత్వ భూమిని భూసేకరణ చేశారని, అందులో భాగమే 38ఎకరాలకు పరిహారం అందజేశారని, మిగిలిన రైతులకు పరిహారాన్ని అందించడంలో అధికారులు కాలయాపన చేస్తున్నరన్నారు. అంతే కాకుండా ఆ భూములకు సంభం దించి మేము రెవెన్యూ నిభందనల పరంగా మేము సాగులో ఉండటమే కాకుండా, అడంగల్, పాసుపుస్తకాలు అన్ని మా పేరు మీదే ఉన్నాయన్నా రు. ప్రభుత్వం వేసిన లే అవుట్ నందు రైతులు అయిన మాకు కాటమయ్య సర్వే నెంబర్ 235-1ఎ లో 2.43ఎకరాలు, ఆకులేటి అదెప్పకు సంభందిం చి 498-1లో 5.13 ఎకరాలు, తాటిచెర్లప్పకు సంబందించి సర్వే నెంబర్ 502-2లో 2.56 ఎకరాలు, వడ్డే నెట్టికంటయ్య సర్వే నెంబర్ 498-2లో 5.10, ఖాసీంపీరా సర్వే నెంబర్ 499-1లో 4.75ఎకరాలు, మాల వేంకటలక్ష్మి సర్వే నెంబర్ 502-1లో 4.52ను సేకరించారు. ఇంత వరకు నష్టపరిహారాన్ని అందించలేదన్నారు.

మాల వెంకటలక్ష్మికి సంభందించి హైకోర్టు నందు భూమి పెండింగ్‌లో ఉందని అధికారులు తెలుపుతు న్నరన్నా రు. పై సర్వే నెంబర్లలో ఉన్న భూమి అంతా 1980లో ప్రభుత్వ భూమి అంతా భూ స్వాముల పేరు మీద వుండటమే కాకుండా, రిజిస్టర్ భూమి కూడా 42ఎకరాలు పైబడి ఉండటంతో గత కలెక్టర్ భన్వర్‌లాల్ వారికి ఉన్న ప్రభుత్వ భూమిని రద్దు పరచి పేదలైన మాకు కేటాయిం చారన్నారు. అయితే భూ స్వాములకు ఉన్న పలుకుబడులతో రెవెన్యూ కోర్టు నందు దావా వేయడంతో రెవెన్యూ కోర్టు నందు భూ స్వాములకు ఈ భూమిపై ఎవరికి ఎటువంటి హాక్కులేదని, మాలవెంకటలక్ష్మికి చెందుతుందని రెవెన్యూ డివిజ నల్ అధికారి 2014లో అర్డ ర్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నేడు అదే రెవెన్యూ అధికారులు గత అధికారి అర్డర్‌ను తప్పులు పడుతూ..కోర్టు నందు ఉందనడం భాదాకారమన్నారు. పై అధికారులు మా మీద దయవుంచి మాకు అందాల్సిన పరిహారాన్ని అందిచే విధంగా సాయం చేయాలని, ఏమి చేయాలో..అర్థంకాక తప్పని పరిస్థితుల్లో భూమి చేజారుతుందన్న ఆలోచనతో జాయింట్ కలెక్టర్‌కు స్పందనలో అర్జీ రూపంలో విన్నవించగా రెవెన్యూ డివిజినల్ అధికారికి తెలియపరిచామని రైతులు రవీంద్ర, ఆకులేటి అదేప్ప, నెట్టికంటయ్య, ఖాసీంపీరా, కాటమయ్య, తాటిచెర్లప్ప తెలిపారు.

## గోవిందనామస్మరణతో పోటెత్తిన వైష్ణవాలయాలు

### - చింతలరాయున్ని దర్శించుకుని ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 2 ప్రభాతవార్త

పట్టణంలోని వైష్ణవాలయాలు సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల గోవిందనామస్మరణతో పోటెత్తాయి. ఇందులో భాగంగా పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండే పెద్దఎత్తున భక్తులు బారులుతీరారు. ఉదయం అర్చకులు మురళిస్వామి సుప్రభాతసేవ, శ్రీవారికి అభిషేకాలు, అమ్మవారికి అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆయన సతీమణి రమాదేవి వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు.

అనంతరం ఆయన స్వామివారు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అర్చకులు మురళిస్వామి శాలువా, పూలమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ వారు భక్తుల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక దర్శనం టికెట్లను ప్రవేశపె ట్టారు. అయినా కూడా భక్తుల రద్దీతో ఆలయం కిక్కిరిసిపోయింది. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు బారీకేడ్లు ఏర్పాటు చేసి తగిన సౌక ర్యాలు కల్పించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంక రించారు. ఆలయం ఆవరణలోని ఆనందపు ష్కరణిలో ఏర్పాటు చేసిన శ్రీవేంక టేశ్వరస్వామి విగ్రహం భక్తులను విశేష ంగా ఆకట్టుకుంది. హాజరైన భక్తులకు ఆలయ కమిటీవారు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి తెప్పిం చిన లడ్డుతో పాటు అన్నవరం శ్రీసత్యనా రాయణ స్వామి ప్రసాదాన్ని పంపి ణీ చేశారు. ఉదయం శ్రీవారి ఉత్స వ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం ఆద్యంతం కేరళకు చెందిన మంగళవాయి ద్యాల నడుమ, డప్పు కళాకారుల కోలాటల మధ్య అంగరంగ వైభవంగా నిర్వ హించారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకు ని ఆలయంలో ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి విఎన్‌కె చైతన్య ఆదేశాల మేరకు పట్టణ సిఐ ఆనందరావు, ఎస్ఐ ధరణి బాబు, పోలీసులు బందోబస్తు ఏర్పా టు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు నాగిశెట్టి సంజన్న, భూమా హరి, కనకాద్రి లక్ష్మిదేవి, మధ్యాల లత, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

## పింఛన్ లబ్దిదారులు జగనన్నపాలనలో దీపావళి పండుగను చూస్తున్నారు

### - కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

కదిరి, జనవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పాలనలో పింఛన్లను పొందుతున్న లబ్దిదారులు దీపావళి వెలుగు కాంతులను ప్రత్యక్షంగా చూస్తున్నారని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి సచివాలయ ఆవరణలో సోమవారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఏమైతే హామీ ఇచ్చారో ఆ హామీలకు కట్టుబడి రూ.2,250 రూపాయలతో లబ్దిదారులకు ఇచ్చి ప్రతి సంవతసం రూ.250 పెంచుతూ ఈ ఏడాదికి 2750 రూపాయల పెన్షన్‌ను లబ్దిదారులకు అందజేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వచ్చే జనవరి మాసానికి ప్రతి లబ్దిదారునికి రూ.3వేల పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెలా 1తారీఖున రూ.1800 కోట్లు పెన్షన్ లబ్దిదారులకు వాలెంటీర్ల ద్వారా అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు ప్రతి వర్గానికి వరాలుగా మారాయన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు తమపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. కదిరి రూరల్‌మండలానికి సంబంధించి 5,423 పెన్షన్లు ఉన్నాయని, లబ్దిదారులకు ప్రతి నెలా 1.50 కోట్లరూపాయలు ప్రభుత్వం అందజేస్తోందన్నారు. నేడు 209 మంది లబ్దిదారులకు నూతన పెన్షన్ల ను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత వర్గ విభేదాలకు స్వస్థి చెప్పి పార్టీలకు అతీతంగా అర్హత పొందిన లబ్దిదారులకు సచివా లయ, వాలెం టీర్ల వ్యవస్థ ద్వా రా వారి ఇళ్ల వద్దకే పథకాలను అందజేస్తు న్నామన్నారు. జగన్ పాలన లోనే ప్రజలు సుభి క్షంగా, సురక్షితంగా జీవ నం సాగిస్తు న్నారని ఎమ్మెల్యే కితాబుని చ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపిడిఓ సుధామణి, ఇఒఆర్డి అంజి నప్ప, మండల కన్వీనర్ ఓం ప్రకాష్, వైస్ ఎంపిపి ఆనంద్ నాయక్, జడ్పిటిసి రాధాభాయి, కృష్ణ నాయక్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఇంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మధుసూధన్‌రెడ్డితోపాటు సర్పంచు శుభలేక విశ్వనాథ్, లక్ష్మితోపాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## గుంతకల్లులో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### - వైకుంఠ ద్వారం ప్రవేశంతో శ్రీవార్ల దర్శనం - భక్తజనసందోహంలో ప్రముఖ దేవాలయాలు

గుంతకల్లు, జనవరి 02 ప్రభాతవార్త

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం వైకుంఠ ఏకాదశి పర్వదినంను పురస్కరించుకుని శ్రీవైష్ణవ దేవాలయాలలో ఉత్తరద్వారం ప్రవేశం ప్రత్యేకతగా సోమవారం ఆలయాల కమిటీల సభ్యులు పర్యవేక్షణలో విశేష అలంకరణల గావింపు చర్యలతో శ్రీవార్ల దర్శనభాగ్యం కల్పనతో ఆయా ఆలయాలు భక్తాదులతో కిటకిట లాడాయి. ప్రధానంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వం స్వామి, శ్రీకన్యకాపరమేశ్వ రిదేవి,శ్రీకోదండరామస్వామి, శ్రీపాండురం గస్వామి, శ్రీఆంజనేయస్వామి, శ్రీఅయ్యప్పస్వామి,శ్రీ ఉమామహేశ్వర ఆశ్రమం తదితర ప్రధాన ఆలయాలల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆయా శ్రీవార్ల మూలవరుల దర్శనభాగ్యంలో భక్తిపారవశ్యంగా హరినామ సంకీర్తనలతో మార్మోగాయి.

ఈక్రమంలో తెల్లవారుజామున ఆలయ వేదపండితులు, అర్చ కులు శ్రీ మహావిష్ణువు ఉత్సవవిగ్రహాలను పవిత్రజలంతో శుద్ధి చేసి ఉత్తం ద్వారం ద్వారా గర్భాలయ ప్రవేశం చేసి మూలవిరాట్‌లకు శాస్త్రోక్తంగా అభిషే కాలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. గత కొన్నేళ్లగా జిల్లాలోనే అత్యంత రమణీయంగా విశేష పూలాలంకరణతో శ్రీ మహావిష్ణువు దశావతా రాల దేవతామూర్తులను అత్యంత సుందరంగా అలంకరించి భక్తుల కు నేత్రానందకరంగా దర్శనభాగ్యం కల్పించడంలో ప్రతియేటా కొంగ్రొత్త అలంకరణలతో ప్రత్యేకతను చాటుకునే ఆనవాయితీలో భాగంగా గుంతకల్లు రాజేంద్రనగర్ ప్రాంతంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రతీతి. దేవస్థానం పరిధిలో ఆలయ నిర్వాహకులు వివిధ రాష్ట్రాల ప్రాంతాలకు చెందిన శిల్పకళాకారులచే రూపొందించిన శంఖంలో శ్రీకృష్ణభగవానుని దర్శ నం, ఆలయం మండపంలో ప్రత్యేకంగా శ్రీవారు మత్స్యావతారంలో దర్శనం, ఆలయ ప్రాంగణంలో శ్రీఅన్నపూర్ణాదేవి శ్రీమహాశివునికి అంది స్తున్న భిక్ష తదితర శిల్పాల అపురూప దృశ్యములను పుష్పములచే అలంకరణలుతో పాటు శ్రీవారి ఆలయ మండపం లో పైకప్పు ను వివిధ ఫలములతో పాటు విశేష పుష్పముల అలంకరణలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదిలాఉండగా ఆలయ అర్చకులు, వేదపండి తులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సంయుక్తంగా వేకువజా మున శ్రీపద్మావతి, శ్రీగోదాదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారి ఉత్సవ మూర్తులకు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించి వేదమంత్రోత్సవ పఠనం మధ్య ఉత్తరద్వారం (వైకుంఠద్వారం) ప్రవేశం చేసి గర్భాలయంకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు వాలంటీర్లు,పలుసేవాకమిటీల సభ్యులు,పట్టణ పోలీస్ అధికారులు,సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.


విశేష అలంకరణలో దర్శనమిస్తున్న కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ మలయప్ప స్వామి వారు


ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) ప్రవేశం నుండి శ్రీవా రి దర్శనంకు బారులు తీరిన భక్తజనులు